మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




**ఐటీడీఏలు నిర్వీర్యం**

సమస్యల వలయంలో చెంచులు

మన్ననూరు ఐటీడీఏలో ఒకే ఒక సీనియర్ అసిస్టెంటుతో సరి

తాగునీరుకు దిక్కులేని చోట సాగునీటికి 12,600 కోట్లు!

నేడు 'ఇందిరా సౌరగిరి జలవికాస' పథకాన్ని ప్రారంభించనున్న రేవంత్‌రెడ్డి

› 3


ఆదివారం SUNDAY 18.5.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+ 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+ 32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 343 ‖ వెల (Price) రూ.8.00


పంచమి

ఆదివారం, సూర్యోదయం: 5-43, సూర్యాస్తమయం: 6-42. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: పంచమి తెల్లవారుజామున 5-58 వరకు, తదుపరి షష్ఠి. నక్షత్రం: ఉత్తరాషాఢ సాయంత్రం 6-52 వరకు. వర్జ్యం: రాత్రి 10-57 నుంచి రాత్రి 12-36 వరకు. రాహుకాలం: సాయంత్రం 5-03 నుంచి సాయంత్రం 6-40 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-57 నుంచి సాయంత్రం 5-49 వరకు. అమృతకాలం: పగలు 12-10 నుంచి పగలు 1-50 వరకు.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


- కడుపు మండిన రైతన్న



తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, సన్నవడ్లకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం అమ్మాపురంలో తొర్రూరు-నర్సంపేట రహదారిపై ధాన్యం బస్తాలకు నిప్పంటించి ఆందోళన చేస్తున్న రైతులు

# తూకంలో తాకట్లు

## అన్నదాత నిలువు దోపిడీ.. క్వింటాలు వడ్లకు 6 కిలోల కోత

- తాలు, తేమ, నాణ్యతలేమి పేరిట కొర్రీలు
- తరుగు పేరిట రైతులకు కాంగ్రెస్ సర్కారు దగా
- ట్రక్‌షీట్ రాయడంలో నిర్వాహకుల జాప్యం
- మిల్లర్లు, సివిల్ సప్లయ్ అధికారుల కుమ్మక్కు
- ధాన్యం కొనుగోళ్లపై చేతులెత్తేసిన అధికార్లు
- తీవ్రంగా నష్టపోతున్న రైతు.. పట్టని సర్కార్

వరంగల్/నల్లగొండ, మే 17(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఆరుగాలం కష్టపడి అన్నదాత పండించిన పంటకు కనీస మద్దతు ధర కల్పించాల్సిన కాంగ్రెస్ సర్కారు కొనుగోలు కేంద్రాల్లో రైతులను దోపిడీకి గురిచేస్తున్నది. ప్రభుత్వ నిర్లక్ష్యంతో మిల్లర్లు, అధికారులు కుమ్మక్కై హలధారిని నిండా ముంచుతున్నారు. నిబంధనల పేరుతో, గన్నీ సంచులు లేవనే సాకుతో ధాన్యం కాంటాలను వారాల తరబడి కొనసాగిస్తున్నారు. ఇదే అదునుగా మిల్లర్లు, అధికారులు కలిసి రైతులను దోచుకుంటున్నారు. యాసంగి పంటలో తేమ లేకున్నా.. ఉందన్న సాకుతో తూకంలో కోత పెడుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే 42 కిలోలు తూకం › 11వ పేజీలో

## రేవంత్ షార్ట్‌కట్ సీఎం

- అనుభవ రాహిత్యం.. అపరిపక్వత సొంతం
- 16 నెలల పాలన కాలమంతా స్కాములే!
- 6 గ్యారెంటీలు అటకెక్కించి అందాల పోటీలా?
- బీఆర్‌ఎస్ మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ధ్వజం › 3



## తెలుగు రాష్ట్రాల్లో ఏడు రోజులు వర్షాలు

- బంగాళాఖాతంలో భారీ తుఫాన్ › 3
- 20 తర్వాత తగ్గనున్న ఉష్ణోగ్రతలు
- 10 నాటికి రాష్ట్రానికి రుతుపవనాలు



# మెట్రో చార్జీల పెంపు వద్దు

- ప్రజారవాణాపై ప్రభుత్వం పగబట్టడం బాధాకరం
- పేద, మధ్య తరగతి ప్రజలపై భారం వేయకండి
- పెట్రో ధరల పెంపుతో పేదల నడ్డివిరిచిన కేంద్రం
- ప్రైవేటు కోసం కాకుండా ప్రజల కోసం పనిచేయండి
- రేవంత్‌కు నగర బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల బహిరంగలేఖ

*పెంచిన మెట్రో చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని హైదరాబాద్ నగర బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావుగౌడ్, కేపీ వివేకానందగౌడ్, మాగంటి గోపీనాథ్, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు, ముఠాగోపాల్, కాలేరు వెంకటేశ్, బండారు లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి శనివారం సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.*

హైదరాబాద్ మే 17 (నమస్తే తెలంగాణ): చార్జీల పెంపుతో నిత్యం మెట్రోలో ప్రయాణించే లక్షలాది ఉద్యోగులు, మధ్య తరగతి ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్రో, నిత్యావసరాల ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచిందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మెట్రో చార్జీలు పెంచి రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు వారిని మరింత ఆర్థిక కష్టాల్లోకి నెట్టడం బాధాకరమని వాపోయారు. టికెట్ రేట్లు రూ.10 నుంచి రూ.20 వరకు పెంచడంతో సామాన్య ప్రయాణికుడిపై ప్రతి నెల సగటున రూ.500 నుంచి రూ.600 వరకు భారం పడుతుందని వాపోయారు. ప్రజలకు › 5వ పేజీలో

# ఉద్యోగుల కోసం.. బీఆర్‌ఎస్ యుద్ధం

## సమరశంఖం పూరించేందుకు సిద్ధమైన పార్టీ నాయకత్వం

- సర్కారుపై పూర్తిస్థాయిలో ఒత్తిడి.. ఉద్యోగులు, పెన్షనర్ల డిమాండ్లపై పోరు
- ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశంలో కేటీఆర్, హరీశ్‌రావు

*ఉద్యోగుల పక్షాన ప్రభుత్వంపై సమరశంఖం పూరించేందుకు బీఆర్‌ఎస్ సిద్ధమైంది. కమిటీల పేరుతో కాలయాపనచేస్తూ ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్న రేవంత్ సర్కారుకు బుద్ధిచెప్తామని పేర్కొంది. ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించింది.*

హైదరాబాద్, మే 17 (నమస్తే తెలంగాణ): లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, పెన్షనర్ల హక్కులు, డిమాండ్లపై స్పందించడం ప్రధాన ప్రతిపక్షంగా తమ బాధ్యత అని బీఆర్‌ఎస్ భావిస్తున్నది. ప్రభుత్వంపై ఉద్యమించేందుకు త్వరలోనే పూర్తిస్థాయి కార్యాచరణ ప్రకటించనున్నట్టు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు, మాజీ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. హైదరాబాద్‌లోని హరీశ్‌రావు నివాసంలో కేటీఆర్, హరీశ్‌రావు ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు సమావేశమయ్యారు. గత 18 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి చేపట్టాల్సిన పకడ్బందీ కార్యాచరణ రూపకల్పనపై లోతుగా సమాలోచనలు జరిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం, డీఏ బకాయిలు, పీఆర్సీ వంటి ప్రధాన డిమాండ్లను పట్టించుకోకపోవడం, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను అందించకుండా సతాయించడం, హామీలపై నిలదీస్తున్న ఉద్యోగులపై వేధింపులు వంటి అంశాలను ఆయా సంఘాల నేతలు సమావేశంలో కేటీఆర్, హరీశ్‌రావు దృష్టికి › 2వ పేజీలో

- అంగన్‌వాడీ టీచర్ల ఆగ్రహం



వేతనాలు పెంచినట్టే పెంచి పాత జీతాలనే చెల్లిస్తూ కాంగ్రెస్ సర్కారు తమను మోసం చేసిందని మినీ అంగన్‌వాడీ టీచర్లు దుమ్మెత్తిపోశారు. సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం మీడియాతో తమ గోడు వెళ్లబోసుకున్న అనంతరం సర్కారుకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు.


## 17 నెలల్లో 3 కమిటీలు

- ఉద్యోగుల డిమాండ్లపై మళ్లీ సాగదీత › 2
- త్రిసభ్య కమిటీ వేసినా ఫలితం శూన్యం
- ముగిసిన గడువు.. మరోసారి చర్చలట!
- ఇంకా రాష్ట్ర సర్కారుకు అందని నివేదిక

# రియల్ ఎస్టేట్ దివాలా!

## పడిపోయిన భూముల క్రయ విక్రయాలు

- సర్కారుకు సగం కూడా రాని రిజిస్ట్రేషన్ల రాబడి
- కరోనా కష్ట కాలంకన్నా దారుణంగా పతనం
- కేసీఆర్ పాలనలో 'రియల్' రంగం కళకళ
- ఖజానాకు నాలుగున్నర రెట్లు పెరిగిన ఆదాయం
- రియల్ ఎస్టేట్‌పై పిడుగుగా మారిన కాంగ్రెస్
- ఏడాదిన్నరలో 40% పడిపోయిన ఆదాయం





హైదరాబాద్, మే 17 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగంపై కాంగ్రెస్ పాలన పిడుగుపాటుగా మారింది. లావాదేవీలు పడిపోయి ఏడాదిన్నర కాలంలోనే దివాలా తీసే పరిస్థితి దాపురించింది. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ కనీవినీ ఎరుగనంతగా రాబడి క్షీణించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం కాగ్‌కు సమర్పించిన నివేదికను పరిశీలిస్తే ఈ విషయం అర్థం అవుతున్నది. గతేడాది రూ.18228 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేయగా.. కేవలం రూ.8473 కోట్లు మాత్రమే వచ్చాయి. అంటే.. అనుకున్నదాంట్లో 46.48% ఆదాయం మాత్రమే సాధించగలిగింది. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఏటా ఖజానాకు ప్రత్యక్షంగా దాదాపు 10 శాతం, పరోక్షంగా మరింత ఆదాయాన్ని సమకూర్చుతూ కీలకంగా › 3వ పేజీలో

## చౌదరిపల్లి భూములపై నిగ్గు తేల్చండి

- 294/4, 294/5 సర్వే నంబర్లపై సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరి ఉత్తర్వులు
- నలుగురు సభ్యులతో రెవెన్యూ కమిటీ
- గతంలో ఇచ్చిన ఉత్తర్వుల నిలుపుదల


హైదరాబాద్, మే 17 (నమస్తే తెలంగాణ): సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట-భూంపల్లి మండలం చౌదరిపల్లి గ్రామంలోని వివాదాస్పద భూములపై వాస్తవాలను నిగ్గు తేల్చాలని కలెక్టర్ మనుచౌదరి నిర్ణయించారు. ఈ గ్రామంలో సర్వే నంబర్ 294లోని కొన్ని బై నంబర్ల భూమి మీద వివాదం ఏర్పడిన నేపథ్యంలో సమగ్ర విచారణకు ఆయన ఆదేశించారు. భూ వివాదం, దాని స్వభావాన్ని నిర్ధారించటం కోసం నలుగురు సభ్యులతో కూడిన రెవెన్యూ కమిటీ ఏర్పాటుచేశారు. ఈ కమిటీ పూర్తిస్థాయి విచారణ జరిపి ఇచ్చే నివేదిక ఆధారంగా తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఈ మేరకు గతంలో తాను ఇచ్చిన బీ1/2479/2024 ఉత్తర్వులను నిలుపుదలచేస్తూ శనివారం ఆదేశాలు జారీచేశారు. చౌదరిపల్లి గ్రామం సర్వే నంబర్ 294లోని భూములపై 19 మంది రైతులు గతంలో కోర్టును ఆశ్రయించారు. 294/4, 294/5 › 2వ పేజీలో

# గుడి పేరుతో బురిడీ

- 10 కోట్ల విలువైన ప్రభుత్వ భూమికి ఎసరు
- సిటీ శివార్లలో కాంగ్రెస్ నాయకుల నయా మోసం
- ముందుగా గుడి నిర్మాణం.. ఆవెంటనే వెంచర్
- భూమిపూజకు హాజరైన కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యే
- వారిని అడ్డం పెట్టుకొని ప్లాట్ల విక్రయాలకు స్కెచ్
- మల్‌రెడ్డి రంగారెడ్డి పేరిట కాలనీ ఏర్పాటు
- నోటీసులిచ్చినా నిర్మాణ పనుల కొనసాగింపు



రంగారెడ్డి/అబ్దుల్లాపూర్‌మెట్, నమస్తే తెలంగాణ 17: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని కొత్తగూడెం గ్రామంలో రూ. 10 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని స్వాహా చేసేందుకు రంగం సిద్ధమైంది. హైదరాబాద్-విజయవాడ రహదారిపై బాటసింగారం పండ్ల మార్కెట్ పక్కనే ఉన్న విలువైన ప్రభుత్వ భూమిపై కాంగ్రెస్ నాయకుల కన్ను పడింది. ఈ భూమిని ఎలాగైనా కాజేయాలని భావించిన సదరు నేతలు అందుకు స్కెచ్ గీశారు. అందులో భాగంగా తొలుత ఆ భూమిలో గుడి నిర్మించి, ఆ తర్వాత › 6వ పేజీలో




## 'పంటల బీమా'పై రివర్స్ గేర్!

- ఇన్సూరెన్స్ ప్రీమియం రైతులు చెల్లించాల్సిందే!
- గత నిర్ణయంపై వెనక్కి తగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం › 11
- నిరుడు ప్రభుత్వమే చెల్లిస్తుందన్న మంత్రి తుమ్మల
- పథకం అమలులో నిబంధనల మార్పునకు కసరత్తు
- విధివిధానాల రూపకల్పనపై తాజాగా మంత్రి ఆదేశాలు

